
శతకాలు

# సుబ్బరాయ స్మృతి శతకము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!



ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్!

# సుబ్బారాయ

## స్తుతిశతకము.

క. శ్రీనిలయుఁడు సత్యదయా
దానజ్ఞానప్రకాశు ధర్మనిరతుఁ బ్ర
జ్ఞానిధి నినుఁ గృపఁ దనతే
జోనిలయముఁ జేయుఁగాత సుబ్బారాయా.

క. సూర్యనృపాలునికొలువునఁ
గార్యము ఖడ్గంబు రెండుకరములఁ గొని సాం
కర్యము గొలుపక మెలపఁగ
సూర్యభినుత సీకె చెల్లె సుబ్బారాయా. 2

క. తనయులుగా బంధులుగాఁ
దనమిత్రులుగా హితప్రతతులుగ మఱియున్
దనతోడివారుగా మన
సున నెంచితి సేవకులను సుబ్బారాయా. 3

క. చిత్రము నీమంత్రమహిమ
చిత్రము నీతంత్రశక్తి జీవితగతియున్
జిత్రము నీపరిపాలన
సూత్రము చిత్రము గదయ్య సుబ్బారాయా. 4

క. నీదానము కడుగుప్తము
నీదయ సర్వసమబుద్ధినే ప్రసరించున్
నీదివ్యదృష్టి నెల్లరు
సోదరులై గదయ్య నీకు సుబ్బారాయా. ౫

క. నిను బయటఁ బాసి మనసున
నిను నిలిపియుఁ దనివి సనక నీసుతులు సుతల్
మనుమలు నీయిల్లాలు
స్సున నొరలఁగఁ జేర్చవేల సుబ్బారాయా. ౬

క. అదె రామబ్రహ్మము నీ
పదభరము సహింపలేక భయసంభ్రముఁడై
మదిఁ గుందుచుండెఁ దేరిచి
సుదిబోధ యొనర్చవేల సుబ్బారాయా. ౭

క. శివనాథశాస్త్రిఁ జూచితె
శివశివ! కన్నీటిసెగలఁ జిమ్మఁగ నెట్లో
ర్తువతండె నీకుఁ బ్రియవ
స్తువులందుఁ బ్రియుండు గాఁడె. ౮

క. ముకుపచ్చలైన నారని
సుకుమారుఁడు బాబురావుఁ జూచితె మాటోం
ట్లకుఁగూడ నతనిఁ గని ముం
చుకొనుం గన్నీటఁ గనులు సుబ్బారాయా. ౯

క. అవివాహితలగు కన్యలు
సవివాహితలైన సుతలు స్వాంతము వసులం
గ వెగఁ గలంగం గాంచి వి
సుపు గాంచుట తగునె నీకు సుబ్బారాయా. 10

క. మనుపుటను మనుమరాండ్రం
దినవారల వెదకి వినక తాతా యనుచున్
బనవుచుఁ బిలువఁగ నెటులో
ర్చ్వెను నీవారల మనంబు సుబ్బారాయా. 11

క. నీపాపసహ్యాదియేస్త్రీ
నీపదసేవిం దృణాంగి నియమ్రాంగ
శ్రీ పతిదేవతయెడ దయ
చూపక విడి చనుట తగునె సుబ్బారాయా. 12

క. నిక్కపుఁ బతిపత్నిత్వము
దక్కెను మీయుభయులందె దైవవశమునన్
జక్కనిశాఖకు పల్లికిఁ
జుక్కకుఁ జందురున కట్లు సుబ్బారాయా. 13

క. ఒకనిషం బెడఁబాయక
యొక యెడ లోకప్రాణ మగుచు నుండి యకట నీ
వొకఁడవు నతి విడి యిప్పుడే
సుకము గొనం జనితివయ్య సుబ్బారాయా. 14

క. అమ్మ యిటులుంటివేమని
యుమ్మలమున బిడ్డ లడలుచుండఁ జిరంజీ
వమ్మ కడుపు చెఱుపైవగఁ
జుమ్మలుచుట్టుకొనిపోవె సుబ్బారాయా. 15

క. నీమంది రాశ్రయంబున
నీమనసుబడిం జరించి నీవలె సుఖులై
ప్రేమించు నీపరిజన
స్తోమమున కిఁకేది దిక్కు సుబ్బారాయా. 16

క. వేంకటరత్నగురుని వా
దాంకములకుఁ బీఠికాపురాధీశ్వరు నా
జ్ఞాంకములకు నీచరిత్రము
సుంకముగాఁ జేసి చనితె సుబ్బారాయా. 17

క. నిక్కము దెలిపిన నెంతటి
యుక్కివునైనను క్షమింప నోపితివి ఖలుం
జక్కటి గలవాని నయిన
స్రుక్కించితి శిక్షచేసి సుబ్బారాయా. 18

క. పతిహితు లెందఱొ ప్రగడలు
మతిమంతులు గలరు గాని మఱి నీవలె భూ
పతిమాన్యులు భూజనసం
స్తుతిపాత్రులు దొరకు టరిది సుబ్బారాయా. 19

క. కడుపునఁ గొట్టవు జీతపు
టడియంత్రను దప్పు దెలిపి యాడుటె కానీ
కడిపెడు బిడ్డలఁ గనుగే
స్తుఁడవగు నీ వెన్నఁ డైన సుబ్బారాయా. 20

క. పతితలఁపు దెలిసి కార్యముఁ
జతురతతోఁ దీర్చు సాహసమె కాని మతా
మతవిహితాహితనిందా
స్తుతులను లక్షింప వీవు సుబ్బారాయా. 21

క. ధైర్యము శౌర్యము వీర్యము
కార్యస్థైర్యంబు ప్రతిభ గలిగి వెలయు నీ
యార్యచరిత్రము పూర్తిగ
సూర్యవిభుం డొకఁడె యెఱుఁగు సుబ్బారాయా. 22

క. దీను లనాథులు సంగ వి
హీనులు నన్నాతురులును వృద్ధులు శరణా
ధీనులగు నార్తజనులను
సూనులక్రియఁ బ్రోచితీవు సుబ్బారాయా. 23

క. తనజీవితపరమార్థము
జన పాలాభీష్టకార్యసాధనమందే
వినియోగించిన సుకృతి
జ్ఞాని విన్నే కంటిమయ్య సుబ్బారాయా. 24

క. రాతిరి పవలనక ప్రచం
డాతపవర్షంబు లనక యనవరతము భూ
నేత పనులఁ దీర్చెడుతతిఁ
జూతుము నిను న్ధాణునట్లు సుబ్బారాయా 25

క. ధాత్రి పతిసేవకంబెం
బుత్రులు మిత్రులును భాగ్యభోగములు ధన
క్షేత్రములు గావు ఘనములు
స్తోత్రార్హము నీచరిత్ర సుబ్బారాయా. 26

క. మానఘనుండవు పరిభు స
న్మాననిధానుఁడవు ధైర్యమందరుఁడవు వి
జ్ఞానివి పౌరుషశాలివి
సూనృతవర్తనుఁడవీవు సుబ్బారాయా. 27

క. నీసరివారెవరయ్యా! నృ
కేసరి వనుమాట మాటకే సరి మఱి నీ
తో సరిపడ గురుకవు లి
చ్చో సరిఁగొని కాని కారు సుబ్బారాయా. 28

క. నరనాథులోకుగుంచెల
మెఱసి తొలఁకుచుండు తలఁపుమినుకు లరయు ని
బ్బరపుంజూపును సద్యః
స్ఫురణము నీకె తగెనయ్య సుబ్బారాయా. 29

క. కుడిచేఁ జేసిన దానం
బెడచేతికిఁ దెలియనిచ్చితే యొడయఁడు నీ
కుడిచెవి నిడునుడి యొందెడ
సుడియించితె యెన్నఁడైన సుబ్బారాయా. 30

క. పలుకెంత తీక్ష్ణమైనన్
జలువలగని నెమ్మనంబు శాసించునెడన్
గలము కఱకైన గతిమం
జులమే దండ్యునెడ నీకు సుబ్బారాయా. 31

క. నీదర్శన మొదవమిచే
నాదివెలమసంఘసౌధ మంధతమిస్రా
చ్ఛాదితమై గళితశ్రీ
సోదరమగునింగిఁ బోలె సుబ్బారాయా. 32

క. పాపపుఁగన్నులు నినుఁ గని
వాపోవుచునుండు రిత్తవాదుల నిడి యా
చేఁపలగంతులు తరగల
సోపానము లెంతసేపు సుబ్బారాయా. 33

క. పురుషులలో నిన్నుత్తమ
పురుషునిగా గౌరవించి బుధులు పొగడ నీ
సిరిగని పెదగూళలు చుర
చుర వోయినసేమిలెక్క సుబ్బారాయా. 34

క. ప్రభువును బ్రెగడయు నీవై
యుభయగతుల మెఱఁగుచుంటు నొక్కప్పుడు నీ
కభయము రత్నగురుం డిడి
శుభకలితుం జేసెఁగాదె సుబ్బారాయా. 35

క. సుబ్బారాయ వియోగం
బిబ్బడిగాఁ జేసి ప్రభున కిచ్చుట నీకే
యిబ్బంది గలిగె స్వర్గముఁ
జుబ్బనచూడాడఁ జనెదు సుబ్బారాయా. 36

క. తన నెచ్చెలి తన చుట్టము
తన యాత్మీయుఁడని నిన్నుఁ దన యంతటివా
నిని జేసిన ధరణీతలే
శుని నెలవందితివె చనఁగ సుబ్బారాయా. 37

క. నినుఁ గృతకృత్యుం డనుచున్
జననాథుఁడు మెచ్చునట్లు సంపూర్ణముగాఁ
బనులం దీర్పక పోవ
చ్చునె నడుమంత్రమున విడిచి సుబ్బారాయా. 38

క. నీతిమతము నీతత్త్వము
పూతము నీవర్తనంబు పుణ్యపురుషవి
ఖ్యాతుఁడవు; నీచరిత్రము
శ్రోతవ్యము సాధకులకు సుబ్బారాయా. 39

క. మత్యమరామాత్యుండవు
సత్యవ్రతుఁడవు నృపాలసత్కృతుఁడవు స
ర్వాత్యయదూరుండవు సం
స్తుత్యగుణాకరుఁడ వీవు సుబ్బారాయా. 40

క. నీతిమతికిఁ గళ గొలుపఁ బు
నీతాంతఃకరణమునకు నియతి నిలుపఁ బ్ర
ఖ్యాతగ్రంథంబులు వినఁ
జూతువు నీవెదప దడప సుబ్బారాయా. 41

క. తీరికతఱిఁ జదివించుచు
భారతకథ లాలకించి బహుదినములు త
త్సారసుధ నీనుఁ జేరలఁ
జూఱాడిన సుకృతి వీవు సుబ్బారాయా. 42

క. సీతానాథోపనిష
ద్వ్రాతముఁ జదివించి తదనువాదంబును నా
చేత లిఖింపఁగఁ జేసితి
నూ తలఁపునఁ గలదొ లేదొ సుబ్బారాయా. 43

క. నాతెనుఁగుసేఁత ధాత్రీ
నేతకుఁ బంపితివొ లేదొ నీవు దెలుపవొ
మాతృకయు లేదిఁకేగతిఁ
జూతు నెవరి నడుగ నింక సుబ్బారాయా. 44

క. ఘనరాజకార్యసాగర
మున నీఁదెడు మంత్రిసత్తముఁడ వగునీకున్
దెనుఁగుం గబ్బము లరసెడు
సునిశితమతి గలిగె నౌర సుబ్బారాయా. 45

క. ఆశ్రితవత్సలుఁడవు స్వా
మి శ్రేయస్సాధకుఁడ వమిత్రజయకళా
విశ్రుతుఁడవు గురుబుధజన
శుశ్రూషారతుఁడ వీవు సుబ్బారాయా. 46

క. అపజయ మెఱుఁగవు; నీయెడ
నపచారములేదు; కలుగ దపవాదము నీ;
కుపదేశకలన నీవా
సుపర్వగురు మించితయ్య సుబ్బారాయా. 47

క. ప్రభుఁడగు సూర్యమహీంద్రుని
సభ మంత్రిపదంబు గన్నక్షణము మొదలు ద
ద్విభవము వర్ధిలఁజేసిన
శుభుఁడవు గురువిభుఁడ వీవు సుబ్బారాయా. 48

క. మనసిచ్చి చన వొసంగిన
జనపతికిన్ జీవితంబు సర్వస్వము న
ప్పన మిచ్చిన నినుఁబోలిన
సునీతు లిల నెందఱుంద్రు సుబ్బారాయా. 49

క. నినుఁగోరువారలకు దరి
సెన మీయఁగ, మనవు లాలసింపక విన, గొ
బ్బున నుత్తర మిడి పనుపఁగ
సునిపుణత లభించె నీకు సుబ్బారాయా. 50

క. మనవుల వినుపక విని యివి
మనుజపతికిఁ దెలుపుదాఁక మఱవ వవల నా
జనుల యదృష్టము మనుజే
శుని చిత్తముఁబట్టియుండు సుబ్బారాయా. 51

క. పెట్టినవారు నుతించినఁ
బెట్టనివారు నినుఁ దిట్టఁబేర్కొని; నీ వ
ట్టిట్టనవు మంచి చెడుగులఁ
జుట్టుకొనవు మెడకు నెందు సుబ్బారాయా. 52

క. గుట్టువిడవు, పెదదారిం
బట్టిచెడవు, పట్టుపడవు, పనివారలఁ బై
మోపెక్కించెడుతఱిఁ బరు లని
చుట్టము లని భేదమిడవు సుబ్బారాయా. 53

క. చేతనయినంత సాయము
చేఁతయు, క్షితిపతికిఁ దెలిపి చేయించుటయే
నీతిగఁ బ్రజఁ దనిపితి విఁకఁ
జూతుమె నీవంటివాని సుబ్బారాయా. 54

క. నీలాలన పాలనములఁ
దేలిబ్రదుకు నాశ్రితులకు దిక్కైదివు దే
ప్రాలవెల పెరిగె నాకట
సోలుచునున్నారు చూడు సుబ్బారాయా. 55

క. నిరుపేదలఁ దయఁ బ్రోచెడు
కరుణాకరుని నిన్నువిడువఁగా నోపక దు
ర్భరదుఃఖంబున సొరిగెడు
సురియాకరఁ జూడుమయ్య సుబ్బారాయా. 56

క. చదువుకొనువారు నీదయ
బ్రదుకులు గడపుకొనువారు బడుగులు వగలన్
గుదులుచునుండిరి వారల
సొద దీర్పఁగ నెవ్వరింక సుబ్బారాయా. 57

క. మిత్రజన సారసురభివి
శత్రుగజాంకుశుఁడ వీవు సకలార్థులకున్
సుత్రామమణివి సముఖ
స్తోత్రము గాదిది నిజంబు సుబ్బారాయా. 58

క. ఎంతని నీసద్గుణమణి
సంతతికిన్ విలువఁగట్టఁ జాలుదును వరా
లింతలయి మేరువంతయు
నుంతకయినఁ జాలకుండె సుబ్బారాయా. 59

క. మతిమంతులు కృతకృత్యులు
ప్రతిపాలనచణులు స్వామిభక్తులు జనస
మ్మతులగు సుకృతుల చరితలు
శ్రుతుల కమృతరసఘుటికలు సుబ్బారాయా. 60

క. కోటులు రాసీ పోసీ
మాట తిరుగనీవు; పోటు మగటిమి మెఱయన్
బాటుపడెదు నీధాటికి
సూటికి సాటి యెవరయ్య సుబ్బారాయా. 61

క. ఇరువదిరెండేఁడులు భూ
వరునకు మంత్రివయి విమలవర్తనమునఁ బెం
పురహింపఁ బేరుగంటివి
సురగురునిం బోలి నీవు సుబ్బారాయా. 62

క. కర మొక్కటి గడియించితి
కరయుగమునఁ బ్రభునిసేవ గావించి తహో
కరకోటి దాన మిచ్చితి
సురలోకము చూఱగొంటి సుబ్బారాయా. 63

క. త్యాగము భోగము నెఱిఁగిన
శ్రీగరిమంగన్న ధర్మశీలికి ముదుపుం
బ్రోగులలోఁగిలి కాఁపరి
జోగులకుం దోల్కి యేడ సుబ్బారాయా. 64

క. నీమము దప్పకయుండన్
స్వామిని సేవించి పేరు వడసితి వెందున్
నీమార్గము దుర్వృతిక
స్తోమమునకు దుర్గమంబు సుబ్బారాయా. 65

క. ఇంతలు నంతలు దెరలై
చింతలఁ జిఱునవ్వు లిట్లు జిగజిగమనె నీ
యంతస్స్మృతిలో; నిట నా
సొంత కవిత యింతలేదు సుబ్బారాయా. 66

క. నీచిత్తము దెలుపఁగ నీ
వాచకము సుబోధకముగ వ్యాఖ్యానింపన్
నీచేఁతలఫలములె సుమి
సూచకములు మంత్రివర్య సుబ్బారాయా. 67

క. పొమ్మనవు రేపొ మాపో
రమ్మని విసివింప వద్దిరా చాలుసురే
లెమ్మన వర్థులు కోరిన
సొమ్ములు నిడుపేళలందు సుబ్బారాయా. 68

క. కృత మెఱిఁగి పాత్రతాపా
త్రత లారసి సత్కరింపఁడలఁచు టె కానీ
మతజాతిభేద మెంచవు
స్తుతి పాత్రము నీచరిత్ర సుబ్బారాయా. 69

క. అతిజాగరూకయుక్తిన్
హితుల నెఱిఁగి చేర్చ సత్యహితుల నెదుర్పన్
జతురుఁడవు నీమతిప్రభ
సుతీక్ష్ణము సునిశ్చితంబు సుబ్బారాయా. 70

క. ఎక్కడి మానవజీవిత
మెక్కడి ధర్మపథగమన మిద్ధచరిత నీ
కొక్కనికె లభ్య మయ్యెన్
జొక్కపు బంగారుత్రోవ సుబ్బారాయా. 71

క. నరనాథమంత్రిపదములు
ధరములు శ్రీకృష్ణరాయపరమేశుఁడు తి
మ్మరుసుం బొరఁబడిరఁట మును
సురవరగురులంతవారు సుబ్బారాయా. 72

క. ఏనిమిషం బేమగునో
యేనాఁటికి నేమిపుట్టి యెట్లు ముగియునో
యౌననఁ గాదన మన సాక
చో నిలువదు ప్రగ్గడలకు సుబ్బారాయా. 73

క. తనబుద్ధి వృద్ధి యుక్తియు
ఘనశక్తియుఁ గార్యసాధకము లై సనమా
త్యనిజతనమునకు ధరణీ
శుని యానతిగూడ వలయు సుబ్బారాయా. 74

క. కోకావంశపయోనిధి
రాకాచంద్రుఁడవు రాజరంజకుఁడవు స
త్ప్రాకల్పుఁడవు సుకృతి వ
స్తోకదయామతివి నీవు సుబ్బారాయా. 75

క. ఆదివెలమజాతికి నీ
వాదర్శవిశుద్ధమూర్తి వమృతుండవు భా
గ్యోదయుఁడవు పరకాంతా
సోదరుఁడవు సుచరితుఁడవు సుబ్బారాయా. 76

క. నీతరమువారు నీకుం
బైతరములవారు గలరు బహుమాన్యులు నీ
జాతినె కా దెందైనన్
జాతుమె నినువంటివాని సుబ్బారాయా. 77

క. తప్పుల నెన్నఁగవచ్చున్
గొప్పలు చెప్పుకొనవచ్చుఁ గుతలేశుకనుల్
గప్పి తినవచ్చు మఱి నీ
చొప్పునఁ జనరాదు గాని సుబ్బారాయా. 78

క. నులివేఁడియూరుపులతో
సలసలకన్నీటితోడ సంతాపముతో
నెల పడుగుచుంటి మిచ్చుట
సులభం బఁటవయ్య నీకు సుబ్బారాయా. 79

క. పురముఁ గుటుంబమ్మును సహ
చరవర్గముఁ బరిజనంబు సంబంధుల నం
దఱ విడిచి పరమపదముం
జేరఁ జనుచున్నావె నీవు సుబ్బారాయా. 80

క. అరుగుము నీత్రోవను భీ
కరమృగములుఁ గఱకు ఱాలుఁ గంటకములు దు
స్తరగహనము లుద్ధతని
ష్ఠురకుత్కీలములు లేవు సుబ్బారాయా. 81

క. ఆర్యవినుత నీపావన
చర్య నెఱిఁగి నీకుటుంబసరణి నెఱిఁగి త
త్పర్యాలోకన మెఱిఁగిన
సూర్యవిభుఁడు గలఁడు సుకృతి సుబ్బారాయా. 82

క. పగలని రేయని యన కొ
క్కగతిన్ విధికృత్యములనె గడపితి భవ మీ
జగమునఁ; బరమందైనను
సుగముగ విశ్రాంతి గనుము. 83

క. కూడము జట్టుగ నీజతఁ
బాడము నీగొంతుఁ గలిపి పరమేశ్వరునిన్
వేఁడము నీసాహాయ్యముఁ
జూడము నీవంక నింక సుబ్బారాయా. 84

క. అశ్రాంతపరమపదసుఖ
విశ్రాంతుని నిన్ను స్మృతిని వెలయునపుడు మే
మశ్రుల విడుచుచుఁ బిలుతుము
సుశ్రుతుల గ్రహింపుమయ్య సుబ్బారాయా. 85

క. అరుగుము జ్ఞానమయంబై
పరమంబై విరజమగుచుఁ బావనమై ని
ర్జరమై పరమై తిరమగు
సురుచిర శుభసదనమునకు సుబ్బారాయా. 86

క. అరుగుము జ్ఞానులు మౌనులు
పరమతపోధనులు ధర్మపరతంత్రులు స
చ్చరితు లుదారులు ధీరులుఁ
గౌరవఁ జనెడు పదముఁజేర సుబ్బారాయా. 87

క. అరుగుము భూతదయాపరు
లురరీకృతసత్యమార్గు లుత్తములు ఘనుల్
నిరతాన్నదాననియతులుఁ
జొరఁగోరెడు పదముఁజేర సుబ్బారాయా. 88

క. అరుగుము త్రికరణశుద్ధిగ
ధరణీవరుఁ గొలిచి తత్పదద్వయమె పరా
త్పరపద మని తలఁచు ఘనులు
చొరఁజాలెడు పదమునకును సుబ్బారాయా. 89

క. అరుగుము వాఙ్మనములు నా
చరణంబులు నొక్కరీతి సాగించుచు సు
స్థిరమతులౌ చరితార్థులు
చేరఁదలఁచు పదంబునకును సుబ్బారాయా. 90

క. అరుగము దురితవినిందితు
లరూఢమతు లధము లశుచు లౌదరికులు వెం
బరపిత్తులు మదమత్తులు
చేరలేని పదంబునకును సుబ్బారాయా. 91

క. అరుగము స్వామిద్రోహులు
పరదారహరుల్ పరాన్నపరధనసక్తుల్
పరహింసాపరులు ఖలుల్
చేరలేనిపదంబునకును సుబ్బారాయా. 92

క. అరుగుము తుంటరులకు జూ
దరులకుఁ జపలురకుఁ గల్లుఁద్రావుదులకు దూ
బరులకు ఖలకర్ములకుఁ
జేరరాని పదంబునకును సుబ్బారాయా. 93

క. అరుగు మటఁ బ్రభులు సేవ్యులు
నెఱదాతలు సద్ధిజనులు నిఱుపేదలు భా
సురభాగ్యనిధానులు భూ
సురు లంత్యజు లనుట లేదు సుబ్బారాయా. 94

క. అరుగు మటఁ గుచ్చితులు మ
చ్చరులును గొండీంద్రు ఖలులు జాల్ములు దుర్వా
దరతులు పంచకులును ని
ష్ఠురులును గానంగ రాదు సుబ్బారాయా. 95

క. ఎవ్వరి యెఱుకకు రానిది
యెవ్వరి మెప్పునకుఁ బోని దీస్మృతి; తనలో
నవ్వుచు నేడ్చుచు వెడలిన
సువ్వాలపదంబె కాని సుబ్బారాయా. 96

క. పరమాత్ముఁడు పరమేశుఁడు
పరమకృపాశాలి పరమపదగురుసౌధాం
తరగతుఁడు పరుఁడు నీకున్
సురుచిరపద మొసఁగుఁగాత సుబ్బారాయా. 97

క. స్వస్తి భవద్విమలాత్మకు
స్వస్తి భవద్వంశమునకు సంబంధులకున్
స్వస్తి మహీపాలకునకు
స్వస్తి జగంబునకు జీవసంఘంబునకున్. 98

క. శుభమగు నీ విమలాత్మకు
శుభమగు నీ సంతతులకు శుభమతి సతికిన్
శుభమగు సూర్యవిభునకున్
శుభమగుఁ దత్ప్రజల కెల్ల సుబ్బారాయా. 99

క. మంగళము సచ్చరితలకు
మంగళ మాదర్శపురుషమణులస్మృతులకున్
మంగళము భువనములకున్
మంగళము సమస్తజనసమాజంబునకున్. 100

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల, పిఠాపురము.
1940—1000